రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రికి జై కొట్టండి

ప్రతిపక్షాల మాటలు విని మోసపోకండి: మంత్రులు పెద్దిరెడ్డి , నాగేశ్వరరావు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంతంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి జగనన్న సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కారుమూరి నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది ముందస్తుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఇరువురు మంత్రులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి కులమతాలు పార్టీలుకు అతీతంగా ప్రజలందరికీ అభిప్రాయ భేదాలు లేకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతున్నది అన్నారు మన రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న అన్ని పథకాల గురించి ఎవరు చెప్పినా వారికి ఎనిమిది లక్షలు బహుమానం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు జగనన్న సురక్ష ద్వారా ఇప్పటివరకు ప్రజలకు సంబంధించిన సేవలు పెండింగ్ ఉన్న వాటిని పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు జులై 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం రాష్ట్రంలో ఉంటుందని తెలియజేశారు సచివాలయ పరిధిలో అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు అంతే కాకుండా రాగులు జొన్న గోధుమలు రైతులు పండించే విధంగా ప్రోత్సకాలు అందించడానికి 250 కోట్లు సర్దుబాటు చేయడం జరిగిందని పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గోధుమలు రాగి కందిపప్పు జొన్నలు మున్సిపల్ పరిధిలో ఉన్న కార్డుదారులకు అందడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వాలు ఎక్కడ కూడా ఒక సెంటు భూమి కొని ప్రజలకు పంచిన పాపాన పోలేదన్నారు అదే జగనన్న ప్రభుత్వం 50 వేల కోట్ల భూములు కొని ప్రజలకు మంచి ఇల్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు అందించడంలో భాగంగా ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు వారి పార్టీ నాయకులు ద్వారా కేసులు వేయించి తనకు సంబంధించిన న్యాయవాదుల ద్వారా స్టే తీసుకొని ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపడం జరిగిందన్నారు విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రైవేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకుని వచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయడం జరిగిందని అందులో భాగంగానే మొన్నటికి మొన్న పదవ తరగతి ఫలితాల్లో అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలబడి జగనన్న వారి సన్మానించుకోవడం జరిగిందన్నారు ఆసరా ద్వారా గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న డ్వాక్రా మహిళల రుణాలను మూడు విడుదలగా మాఫీ చేసి నాలుగో విడత కూడా మాఫీ చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలు అందిస్తున్నామని రాబోయే ఎన్నికల్లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి 2024 ఎన్నికల్లో గెలిపించాలని కోరారు ప్రతిపక్షాల మాటలు వింటే మీ జీవితాలు రాష్ట్ర భవిష్యత్తు ఎండాకాలం కావడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఎండి వీర పాండియన్ జిల్లా కలెక్టర్ శ్రీ శాన్మోహన్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తంబాలపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి చిత్తూరు శాసనసభ్యులు శ్రీనివాసులు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు టీడీపీ సభ్యులు అశోక్ కుమార్ మూడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద చైర్మన్ కొండవీటి నాగభూషణం ఎంపీపీ భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ నలిం భాష అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించే బాధ్యత గ్రామ వాలంటీర్లదే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: పేద ప్రజల కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చడంలో అర్హులను గుర్తించే బాధ్యత గ్రామ వాలంటీర్ల పై ఉన్నట్టు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు.శనివారం మండల పరిధిలోనే అలిమేలు మంగాపురం,చెరివి గ్రామ సచివాలయ ప్రాంగణంలో గ్రామసర్పంచ్ శిరీష శిరీష శ్రీనివాసులు రెడ్డి,సుజాత సుధాకర్,రత్నమ్మ పరంధాం అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్,తహసిల్దారు షేక్ జరీనా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ప్రతి మసుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశే ఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏఎంసి బాలాజీ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏం పురం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ది అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడడంలో గ్రామ వాలంటీర్ల పాత్ర కీలకమన్నారు.అలాగే సామాజిక భద్రత పింఛను,అమ్మ ఒడి,చేయూత, ఆసరా తదితర పథకా లకు సంబంధించిన లబ్ధి వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఇదే తరహాలో చెరివి సచివాలయ ప్రాంగణంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 248 లబ్ధిదారులకు ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ శివకుమార్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, రెవెన్యూ డిటి రవిచంద్రబాబు,మండల పరిషత్ సూపరిండెంట్ రమణ కుమార్,వీఆర్వో ఇళయరాజ,మధుబాబు, డిజిటల్ అసిస్టెంట్ చైతన్య, వెల్ఫేరు నరేంద్ర, మహిళా పోలీసులు లత,పంచాయతీ సెక్రటరీలు కుమద,సురేష్ నాయక్ ,డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ, దాసుకుపం సర్పంచ్ రవి రెడ్డి వైఎస్ఆర్సిపి నేతలు సెంథిల్ కుమార్, వ్యవసాయ మండల సలహా సంగం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,గురునాథం,ఢిల్లీ బాబుయాదవ్ గోవింద్ స్వామి,రాబర్ట్, పలువురు గ్రామ వాలంటీర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పశువైద్యశాల ఏర్పాటుకు శ్రీకారం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం శానంబట్ల పంచాయతీ కొత్త శానంబట్ల గ్రామస్తులకు శుభ వార్త అందనుంది. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పశు వైద్య శాల ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తీసుకుని భవన నిర్మాణ పనులు చేయాలని అధికారులను ఆదేశించడం, అందుకు సరిపడ నిధులు మంజూరు చేయించడం చకచకా జరిగిపోయాయి. అయితే అవసరమైన స్థలం లేకపోవడంతో ఇంతకాలం ఎదురుచూసినప్పటికీ ఆ గ్రామానికి చెందిన మునిరత్నం రెడ్డి తన ఆధీనంలోని పొలాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతో ఆసుపత్రి భవన నిర్మాణంకు వీలైనంత త్వరగా భూమి పూజ చేయనున్నారు. అలాగే తుడా నిధులతో నిర్మించే జగనన్న సమావేశ మందిరం పనులను కూడా అక్కడే ప్రారంభం చేయనున్నారు. అదేవిధంగా గ్రామస్తులకు అవసరమైన సురక్షిత మంచినీటి శుద్ధి కేంద్రం (ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్) ఏర్పాటుకు అదే గ్రామానికి చెందిన నరసింహారెడ్డి తన కుమారుని జ్ఞాపకార్థం స్థలం కేటాయించడంతో శరవేగంగా పనులు పూర్తిచేయనున్నారు.కొత్త శానంబట్ల గ్రామంలో జరుగనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన స్థలం ఎంపికను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి,వైసీపీనేతలుసురేష్ రెడ్డి, శంకర్ యాదవ్, ఎంపీడీవో రమేష్ లు శనివారం పర్యవేక్షించారు.

వాసవిక్లబ్‌చే పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలు మేరకు వాసవి క్లబ్ సూళ్లూరుపేట ప్రెసిడెంట్ కాళంగి పవన్ సెక్రటరీ పైడిమర్రి కిషోర్ ట్రెజరర్ ముమ్మడిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథి గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పొట్టి హనుమం తరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాంకో ఆర్డినేటర్ చందా వెంకట స్వామి,ఇడపా లపాటి వరప్రసాద్,నూతలపాటి శ్రీనివాసులు అతిథిలు గా విచ్చేయగా సూళ్లూరుపేట క్లబ్ వారు 9సేవా కార్యక్రమములు నిర్వహించారు ఇందులో మొదట గో సేవ,పేద రైతు కి ఉచితంగా పిచికారీ యంత్రం,రిటైర్డ్ సైనిక వ్యక్తి ని సన్మానిచడం,పేద ఆర్యవైశ్యులకు ఒక నెల ఫల సరుకులు ,పేదలకు చీరలు పంపిణి,ఒక సిమెంట్ బెంచ్,ఆర్యవైశ్య చిన్నారి క్రీడా ఆర్యవైశ్య విజేతలకు అవార్డులు, ప్రపంచ చార్టర్ డే మరియు అంతర్జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకొని చార్టర్ అకౌంట్ ని మరియు ప్రముఖ డాక్టర్ వెంకన్న బాబు(వీనస్ హాస్పిటల్ అధినేత) ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్స్ రావూరి సుబ్రహ్మణ్యం,దుర్గి రమేష్ వైస్ ప్రెసిడెంట్స్ యక్కల నాగేశ్వ రరావు, పాదర్తి అమరనాథ్,జాయింట్ సెక్రటరీ తాత సునీల్,అలవల సురేష్,అలవల శ్రీనివా సులు, కాకి శ్రీ రామా మూర్తి,కుప్పం దిలీప్,ఓలేటి బాలసత్యనారాయణ,ఓలేటి ఏడుకొండలు,తన్నీరు మనోజ్, అద్దంకి శ్రీనివా సులు ,దుడ్డు చంద్రశేఖర్,కోట గోవర్ధన్ తదితరులు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు.

యువగళం పాదయాత్ర విజయవంతానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - చిట్టమూరు : చిట్టమూరు మండలంలో జూన్ నెల 26వ తారీఖున ప్రారంభమైన యువగళం పాదయాత్ర మండల టిడిపి కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా బిసి నాయకులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేసినందుకు మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో మొట్టమొదటిసారి జూన్ నెల 26వ తారీఖున గుణపాటిపాలెంలో ప్రారంభమై 30వ తారీకు వరగలి వద్ద ముగియడంతో అక్కడ నుండి సర్వేపల్లి కి యువగళం పాదయాత్ర తరలిపోయినది. గూడూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జరిగిన యువగళం పాదయాత్రకు చిట్టమూరు మం డలం నుండి భారీ సంఖ్యలో ప్రతి గ్రామంలో పాల్గొని ప్రజా సమస్యలను యువ నాయకుడు లోకేష్ బాబుకు తెలియపరుస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పాదయాత్రను విజయ వంతం చేసినందుకు చిట్టమూరు మండల ప్రజలకు టిడిపి నాయకులకు బీసీ నాయకులకు మరొక్క సారి చెంచు రామయ్య ఆచారి ధన్యవాదాలు తెలిపారు.

కష్టాల్లో ఉన్న కార్యకర్తల పాలిట నారాలోకేష్ దేవుడు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పార్టీ కార్యకర్తలను తన సొంత కుటుంబ సభ్యులు గా చూసుకొని వారి బాగోగుల పట్ల అత్యంత శ్రద్ధ వహించడం ఒక్క నారా లోకేష్ కే దక్కుతుంది.మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎన్ భాస్కరన్ పేర్కొన్నారు. నారాయణ వనం మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ భాస్కరన్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఉన్నా ఎక్కడో ఒక మూలలో ఉండే ఒక సామాన్య కార్యకర్త గురించి పట్టించుకోవడం అంటే అది తండ్రికి మించిన తనయుడు నారా లోకేష్ ఇచ్చే భరోసా. నాకు ఆరోగ్యం సరి లేదన్న విషయం తెలిసి ఫోన్ ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. మొదట నెల్లూరు డాక్టర్ శివప్రసాద్ చెప్పి సమస్యను వెంటనే పరిష్కరించమని ఆదేశించారు. మరునాడు హైదరాబాద్‌లో ఉన్న డాక్టర్ మస్తాన్ యాదవ్ నన్ను బాగుచేయు పనిని లోకేష్ అప్పగించారు. ఆమేరకు డాక్టర్ గారు హైదరాబాద్ కు పిలిపించుకొని పరీక్షలు చేసి 4 రోజులు ఆయన పర్యవేక్షన లోనే ఉంచి చికిత్స చేశారు. మరో 30 రోజులు రెస్ట్ లో ఉండి డాక్టర్ గారిచ్చిన సలహాలను పాటిస్తూ, మందులు వాడాలని సూచించారు డాక్టర్ చాలా శ్రద్ధ తీసుకున్నారు నా బాగు కోసం ఎంతో కృషి చేస్తున్న డాక్టర్ మస్తాన్ యాదవ్ నా విషయాన్ని పర్యవేక్షిస్తున్న డా శివప్రసాద్ ధన్యవాదములు. దేవుడిలా నన్ను ఆదుకొంటున్న నారా లోకేష్ జీవితాంతం రుణపడి ఉంటాను.

పేద విద్యార్థి భవిష్యత్‌కు అమ్మఒడి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిక : అర్హత కలిగిన పేద విద్యార్థి భవిష్యత్ కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి అమ్మ బడి పథకం ద్వారా ఆదుకుంటు పై చదువుకు ఉపయో గపడే విధంగా చేయూతను అందిస్తున్నారని సత్యవేడు శాసనసభ్యులు కోనేటి అదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో శనివారం జడ్పిటిసి ప్రతిమ అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య ఆధ్వర్యంలో అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సత్యవేడు కోనేటి ఆదిమూలం మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు అందిస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో జగనన్న అమ్మఒడి పథకం కూడా ఒకటి. నవరత్నల్లో భాగమే ఈ పథకం. ఈ స్కీమ్ కింద రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లుల బ్యాంక్ అకౌం ట్లలో నేరుగా డబ్బులు జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షులు విద్యానాథరెడ్డి, విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవుల ముని సుబ్రమణ్యం, సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉపసర్పంచ్ కేఎం రాజ, తహసిల్దార్ హనుమాన్ నాయక్, ఎంపీడీవో డి నరసింహారావు, మణి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో లబ్ధి చేకూరాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : జగనన్న సురక్ష కార్యక్రమం తో లబ్ధి చేకూరే విధంగా అధికారులు సంసిద్ధంగా ఉండాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం ఎంపీడీవో డి నరసిం హారావు అధ్యక్షతన వైయస్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల వినతులను సంతృప్త స్థాయిలో పరిష్క రించడం, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 'జగన న్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' ద్వారా సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారు. జగనన్న పాలనలో ఈ నాలుగేళ్ల నవరత్నాలు పథకం ద్వారా సాంకే తిక లోపం లబ్ధి పొందనివారిని గుర్తించి సాంకేతిక లోపం సరిచేసి సురక్ష కార్యక్రమంలో ద్వారా లబ్ధి చేకూరి విధంగా చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూదూరు వెంకటమ్మ , ఉప సర్పంచ్ కెఎం రాజా, నిరంజన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు

ఘనంగా టీడీపీ నేత రంగినేని చెంచయ్యనాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి, శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. రంగినేని చెంచయ్య నాయుడు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని టీడీపీ నేతలు ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత, నాయకులు ,అభిమానులు పాల్గొన్నారు. కాగా అంతకు మునుపు చెంచయ్యనాయుడు శ్రీకాళహ స్తీశ్వరస్వామిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు.

ఎంజిఎం హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం విజయవంతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జూలై 1 వతేది డాక్టర్స్ డే సందర్భంగా ఎంజిఎం హాస్పిటల్స్ వారు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఎంజిఎం హాస్పిటల్స్ వారు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సంయుక్తంగా ఈదులగుంట ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 100 మంది పాల్గొని వారికి కావలసిన వైద్య సలహాలు తీసుకున్నారు. ఎంజిఎం హాస్పిటల్స్ డాక్టర్ లు గుండె సంబంధిత వైద్య నిపుణులు వివేక్ చైతన్య, జనరల్ మెడిసిన్ శివ కిషోర్ యాదవ్, చిన్న పిల్లల వైద్య నిపుణులు ఉమామహేశ్వర్ రావు, పంటి సంబంధిత వైద్య నిపుణులు అర్చన, డిఎంఓ పవన్ కుమార్ లు వైద్య శిబిరంలో పాల్గొని తమ వైద్య సలహాలు, సూచనలు తెలియ చేశారు. ఈ వైద్య శిబిరంలో మందులు ఉచితంగా ఇవ్వడమే కాకుండా పరీక్షలు కూడా చేశారు. ప్రెస్ క్లబ్ వారు దగ్గరుండి డాక్టర్ లకు, ప్రజలకు కావలసిన ప్రతి అవసరలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఎంజిఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ 2018 వ సంవత్సరంలో ఎంజిఎం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామని, ఇప్పుడు ఈదులగుంట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం ఎంతో ఆనందంగా ఉందని, అత్యవసర వైద్య సేవలకు 24 గంటలు ఎంజిఎం హాస్పిటల్స్ నందు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కామేష్, సభ్యులు, సిపిఎం జిల్లా కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

డాక్టర్లకు సత్కారం

విశాలాంధ్ర - పలమనేరు : డాక్టర్స్ డే ను పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో డాక్టర్ రాజారెడ్డి డాక్టర్ కదిరప్ప లను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసీనాదం నాయుడు మాట్లాడుతూ...డాక్టర్లు దైవంతో సమానమన్నారు.కొంతమంది అక్కడ కూడా అత్యాశ తో రోగుల్ని పీడించిన చాలామంది దైవ సమానులుగా వైద్యం చేస్తున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి నరేంద్ర,సీతారామయ్య, శివశంకర్ రెడ్డి,సుదర్శన్ ఆచారి,గురుమూర్తి, భాస్కరయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం,వివి ప్యాట్‌లను భద్రపరచు గోడౌన్లు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర- రేణిగుంట : రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా కొత్తగా మ్యానుఫ్యాక్చర్ చేయబడిన బెల్ ఎం3 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మరియు వివి ప్యాట్ లను భద్రపరచడం కొరకు గుర్తించిన రేణిగుంట ఏర్పోర్ట్ సమీపంలోని కేంద్ర గిడ్డంగుల గోడౌన్లను జెసి డికే బాలాజీ తో కలిసి పరిశీలించి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి గోడౌన్లను ఈవీఎంలు, వివి పాట్లు భద్ర పరచుటకు ఎన్నికల సంఘం నిబంధనల భద్రత ప్రమాణాల మేరకు వాకిళ్లు, అగ్నిమాపక సాధనాలు, కరెంటు, సీసీటీవీ ల ఏర్పాటు తదితర భద్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ కోదండరా మిరెడ్డి, తిరుపతి ఆర్డిఓ నర్సారెడ్డి శ్రీకాళహస్తి ఆర్డిఓరామారావు జిల్లాఆర్అండ్‌బి అధికారి సుధాకర్ రెడ్డిపాల్గొన్నారు.

అర్హులైన అందరికీ న్యాయం జరగాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజే యాల నేదే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించినట్లు సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. పురపాలక పరిధిలోని మన్నారు పోలూరు సచివాలయంలో శనివారం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన స్థానిక ఆర్డిఓ చంద్రముని రానాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఉన్నారని ఇంకా అరుహులైన వారు ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూసే అందుకే జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు జగనన్నకు చెబుదాం అనుసంధానమే జగనన్న సురక్ష పథకం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్, పురపాలక సంఘం వైస్ చైర్మన్లు చిన్ని సత్యనారాయణ గుప్తా పోలూరు పద్మ కౌన్సిలర్లు రమ్య తుపాకుల సుశీల పేరునాటి లక్ష్మీదేవి గుణపాటి మునుస్వామి మహేష్ పముజుల విజయలక్ష్మి సౌజన్య మునీంద్ర వైసిపి నేతలు తుపాకుల ప్రసాద్ గోగులు తిరుపాల్ ఐతే శ్రీధర్ మల్లి శ్రీనివాసులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక బైరాగి పట్టెన ఏఐటీయుసి కార్యాలయం నందు ఆటో యూనియన్ మహాసభల కరపత్రాల విడుదల కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కేదారి. రాధాకృష్ణ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన తిరుపతి జిల్లా ఆటో యూనియన్ ప్రథమ మహాసభ బైరాగి పట్టెడ గంధం నేని శివయ్య భవన్లో జరప చున్నాము ఈ మహాసభలు ఎంతో ప్రాధాన్యత గలవి. కావున జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎక్కువ శాతం యువకులు చదువుకొని ఉద్యోగాలు లేక ఆటో కార్మికులుగా మారుతున్నారు వీరిని ఆదుకోవలసిన ప్రభుత్వాలు నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో ఓనర్ కమ్ డ్రైవర్ గా ఉన్నవారికి మాత్రమే 10000 ఇస్తూ అందరి దగ్గర పెట్రోలు డీజిల్ ధరలపై సుమారు సంవత్సరానికి అన్ని రాష్ట్రాలతో పోలిస్తే 20,000 నుండి పైగానే వసూలు వసూలు చేస్తోంది ఎక్కడ చూసినా ట్రాఫిక్ పోలీసులు సెల్ ఫోన్ లో ఫోటోలు తీసి వందలు వేలల్లో పెనాల్టీలు వేస్తున్నారు ఇది చాలదన్నట్టు ఆటోలు కొనుగోలుకు ప్రైవేట్ ఫైనాన్సర్ ను ఆచరిస్తే వడ్డీలకు వడ్డీలు చక్ర వడ్డీలు వసూలు చేస్తున్నారు పెరిగిన నిత్యవసర ధరలతో సతమతమవుతున్నారు ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకోబోతున్నాం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నగర ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కె .వై. రాజా ఎన్ .డి .రవి ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. సురేష్ ఎం. వెంకటేష్ . మహిళా ఆటో యూనియన్ నాయకురాలు బి. ప్రమీల. శ్రీను.మురళి. సతీష్. శేఖర. తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కారానికి చక్కటి వేదిక సబ్‌స్టేషన్ కమిటీ సమావేశాలు

విశాలాంధ్ర- సత్యవేడు: వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి సబ్‌స్టేషన్ కమిటీ సమావేశం ఒక చక్కటి వేదికని స్థానిక ఎంపీపీ,సబ్ స్టేషన్ కమిటీ చైర్మన్ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.శనివారం మండల పరిధిలోని ఇరుగుళం సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ శాఖ ఏడి చంద్ర నాయక్ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను స్థానికంగా నిర్వహిస్తున్న కమిటీ సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకుపోయే వెసులుబాటు ఉందన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ వెంకటస్వామి,వ్యవసాయ అధికారి మురళి సబ్‌స్టేషన్ కమిటీ సభ్యులు మునికృష్ణయ్య,ఎబినేజర్,చంద్రశేఖర్ రెడ్డి,పలు రైతులు పాల్గొన్నారు.

అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సదస్సు

విశాలాంధ్ర -చిల్లకూరు: అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిష్ణపట్నం పోర్టులో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయశాఖాదికారి భవాని ముఖ్య అతిధిగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదాని ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్న రైతు ఉత్పత్తి సేవాసంఘాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సు లో తమ్మినపట్నం , లింగవరం మరియు గుమ్మళ్ళదిబ్బ గ్రామాల రైతులు వ్యవసాయ సహాయకులు విజయ , అదాని ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్ రంజన్, రమేష్ బాబు, డాక్టర్ సెల్వరాజ్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీవీకి సత్రవాడ ప్రవీణ్ సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సీవీనాయుడును శనివారం టీడీపీ యువ నేత సత్రవాడ ప్రవీణ్ సన్మానించారు. ఎస్సీవీనాయుడు ఇటీవల చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సత్రవాడ ప్రవీణ్ తన అనుచరులతో కలసి ఎస్సీవీనా యుడు ఇంటికి వెళ్లి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సత్ర వాడ ప్రవీణ్ యువత పాల్గొన్నారు.

కాపుగున్నేరిలో విజయవంతంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మండల ంలోని కాపుగున్నేరి సచివాల యంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైంది. ఈ పథకంలో భాగంగా 517 మంది దరఖా స్తుదారులకి 11 రకముల ధృవీకరణ పత్రాలను ఎటువంటి రుసుము వసూలు చేయకనే ఉచితంగా పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ధరకాస్తుదారులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ చేమూరు స్వప్న అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమంలో చేర్లోపల్లి సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వైసీపీ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తోపాటు వైసీపీ మండల కన్వీనర్ నాగురు రెడ్డి, ఎంపిడివో పఠాన్ రఫీ ఖాన్, తహశీల్దార్ ఎం.రూప్ చంద్, విఆర్ఓ బి.నారయణ స్వామి, పంచాయితీ కార్యదర్శి జీఎస్‌పి శారదా దేవి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష

- కలెక్టర్ వెంకటరమణ రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి : సమస్యలు సత్వరం పరిష్కారం చేసేందు కే జగనన్న సురక్ష కార్యక్రమం అని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు.మన్నూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష గ్రామసభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ని మీ వద్దకు పంపించింది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉండి , ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించేందుకు జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు.సచివాలయం పరిధిలో అమ్మ ఒడికి ఎంతమంది విద్యార్థులు అర్హత సాధించాలని వివరాలు అడిగి ఆరా తీశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో కిరణ్ కుమార్ డి ఎల్ డి ఓ వాణిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీఓ రవీంద్ర బాబు,ఎస్ ఐ వీరనారాయణ,వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి, పాకపూడి సర్పంచ్ గోపికృష్ణా రెడ్డి ఆర్ ఐ పూర్ణచంద్ర వివోఆర్ది మోహన్ రాజు అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీషహౌసింగ్ ఏ ఈ వెంకటేశ్వర్లు ,ఏపీఓ మృత్యుంజయ వైస్సార్ కేపీ సీసీ లు ఇందిర, వెంకటరమణ,మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

4న సీఎం చిత్తూరుకు రాక

విశాలాంధ్ర –చిత్తూర: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్‌రెడ్డి ఒక రోజు పర్యటనలో భాగంగా ఈనెల 4న జిల్లాకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి 4న ఉదయం 10 గంటలకు చిత్తూరులోని మెసానికల్ గ్రౌండ్స్ నందు ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనం తరం రోడ్డు మార్గంలో ఉ.10.30 కు చిత్తూరు డేయి రి చేరుకొని నిర్మాణానికి భూమి పూజ, శిలా ఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని, అమూల్ సంస్థ ప్రతినిధులతో పరస్పర చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. అక్కడినుంచి బయల్దేరి ఉ.10.55 లకు పోలీస్ ట్రెనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఎగ్జిబిషన్, ఫోటో సెషన్ ను పరిశీ లించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. తదనంతరం హెలికాప్టర్ ద్వారా పోలీస్ ట్రెనింగ్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుండి బయల్దేరి మ.12.55 గం.లకు చిత్తూరు సిఎంసి ఆసుపత్రి చేరుకొని 300 పడకల ఆసుపత్రి నిర్మా ణానికి భూమి పూజ, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మ.1.30 హెలికాప్టర్ మార్గంలో రేణిగుంట బయల్దేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

చిత్తూరు డెయిరీలోని స్క్రాప్ అమ్మకాల

అవకతవకలపై దర్యాప్తు జరపాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర– చిత్తూరు: చిత్తూరు విజయా డెయిరీలో కోట్లు రూపాయలు విలువ చేసే స్క్రాప్ ను కొల్లగొట్టేందుకు రంగం సిద్ధమైనట్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు ఆరోపించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అందులో ఉన్న విలువైన స్క్రాప్ స్టీల్ ను తుక్కు కింద విక్రయించి ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని అధికారులు గండి కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనకు ముందు గానే అందులోని సామాగ్రిని ఖాళీ చేయాలనే నిబంధనతో కలెక్టర్ టెండర్ ఖరారు చేశారు.అయితే ఈ వేలంపాటలో ఒక వర్గం సిండికేట్‌గా ఏర్పడి కోట్ల రూపాయల విలువగల సామాగ్రిని తక్కువ రేట్లు దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది కోటి రూపాయలు దాటితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ద్వారా టెండర్లు పిలవాలని నిబంధనలు ఉన్నప్పటికీ , ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. ప్రముఖ స్టీల్ సంస్థలకు విక్రయించాల్సిన స్క్రాప్ ను, వస్తువులను గుజిరి వ్యాపారస్తులకు నామమాత్రపు ధరకు కట్ట పెట్టడం శోచనీయమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని విజయ డేయిరి స్క్రాప్ లో జరుగుతున్న అవకతవకలపై దర్యాప్తు జరిపి కోట్లాది రూపాయలు దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఇ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్ళను ఉన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

జగనన్న సురక్షను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : నీలమ్మ

విశాలాంధ్ర – వి. కోట: ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం లోని ప్రజలకు సంక్షేమ పథకాలు సంతృప్తికరంగా అందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బైరుపల్లి పంచాయతీ సర్పంచ్ నీలమ్మ కోరారు. శనివారం పంచాయతీ లో ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆదేశాల మేరకు" జగనన్న సురక్ష " కార్యక్రమం పై పంచాయతీ లో అవ గాహన కల్పించారు. జూలై నెల మొత్తం 11 రకాల ధృవీకరణ పత్రాలు వాలంటరీలు, గృహసారథుల ద్వారా పూర్తిగా ఉచితంగా అందజేస్తారని ప్రజలకు కుల, ఆదాయ, మ్యుటేషన్, లాంటి అన్ని ధృవీకరణ పత్రాలు అందిస్తారని అవసరమైన వారికి వాలంటరీలు ఇళ్లవద్దకే వచ్చి దరఖాస్తులు పూర్తి చేయడం నుండి ధృవీకరణ పత్రాలు అందించే వరకు అన్ని సేవలు ఉచితంగా చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వినోద, డి. టి. బాలాజీ , వార్డు సభ్యులు, వలంటీర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లోనే నాణ్యమైన భోజనం

విశాలాంధ్ర – కార్వేటినగరం : మండలంలోని గుండు కానీ దళితవాడలోని ప్రాథమిక పాఠశాలల్లోని శనివారం ఎంపీపీ లతబాలాజీ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి ఇంట్లో కన్నా జగనన్న ప్రవేశపెట్టిన భోజనాలు నాణ్యమైన రుచితో ఉందన్నారు. అదేవిధంగా విద్యపై కొన్ని జనరల్ ప్రశ్నలు అడిగిగగా పిల్లలు చక్కగా సమాధానం చెప్పారు. వారి వెంట ఎంఈఓ మనోజ్ కుమార్, వైస్ ఎంపీపీ మన్నెమ్మ, హెచ్ఎం శివాజీ, తదితరులు ఉన్నారు.

రాస్ కేవికే వారిచే కందిపంట సాగు అవగాహన

విశాలాంధ్ర–వెదురుకుప్పం: మండలంలోని రాస్ కే.వి.కే, కరకంబాడి వారి ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రతా మిషన్ వారి సహకారంతో పప్పు జాతి పంటలలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రద ర్శనా క్షేత్రాల ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా వెదురుకుప్పం మండలం కొమరగుంట గ్రామాలలో కంది ప్రదర్శనా క్షేత్రాల ను కే.వి.కే హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు, శాస్త్రవేత్త దివ్య,పద్మజ ఏర్పాటు చేశారు.రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రదర్శన క్షేత్రంలో భాగంగా కంది రకం ఎల్.అర్.జి. 105 విత్తనం, జీవన ఎరువులు, కలుపు మందులను అందించారు. ఈ కంది రకం 170 రోజులు పాతకాలం, వెర్రి, ఎండు తెగుళ్లు తట్టుకొని, హెక్టారుకు ఖరీఫ్‌లో 20 నుండి 25 క్వింటాళ్ల వరకు మంచి దిగుబడి ఇస్తుందని అన్నారు. రైతులు ఇటువంటి మంచి రకాలను తరువాత పంటకు విత్తనంగా వాడుకొని అదేవిధంగా గ్రామంలోని తోటి రైతులకు కూడా అందించే స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమ అనంతరం గ్రామాలలో వివిధ పంట క్షేత్రాలు సందర్శించి గుర్తించిన సమస్యలకు తగు నివారణ చర్యలు సూచించారు . కార్యక్రమంలో కే.వి.కే హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, కే.వి.కే శాస్త్రవేత్త శ్రీ దివ్య, పద్మజ, గ్రామ వ్యవసాయ సహాయకులు చెంగమ్మ, సర్పంచ్ ద్రాక్షాయని, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం నిర్మాణానికి రూ.45 లక్షలు

- మంత్రి పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నాయకులు

విశాలాంధ్ర – చౌడేపల్లె : పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లె మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.45 లక్షలు ఆంధ్రప్రదేశ్ అటవీ విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంజూరు చేయటం జరిగింది.ఇందుకు పూర్తి సహకారం అందించిన తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,పుంగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ద్వారా మంజూరయ్యాయి.వీరికి ఎస్సీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.చిత్తూరు జిల్లా కలెక్టర్,జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి మంత్రి ద్వారా అందజేయడం జరిగింది.వీరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కేంద్రమైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు మంత్రి ద్వారా జి.రాజ్యలక్ష్మి,డిప్యూటీ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ వారికి ఎస్సీ నాయకులు అందజేసిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.త్వరలో అంబేద్కర్ విగ్రహం కూడా నిర్మాణం చేయబడుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి,మాజీ ఎంపీపీ అంజిబాబు,అంబేద్కర్ భవన్ అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప,ఎస్సీ నాయకులు డిస్ సూరి,శంకరప్ప,భాస్కర వేణు ఎంపీటీసీ శ్రీరాములు,సర్పంచి భాగ్యలత ,హరి,కోరపతి శ్రీనివాసులు,చారల గోవిందు,చౌడేపల్లి నాయకులు అంబేద్కర్ భవన్ మరియు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన అధికారులు,నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అలరించిన దుర్యోధన వధ

విశాలాంధ్ర – కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ, ధర్మరాజులస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం దుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టి భక్తులకు సర్వదర్శనం కల్పించారు, మధ్యాహ్నం భాగవతారిణి రెడ్డెమ్మ హరికథా కాలక్షేపాన్ని కనులకు కట్టినట్లు ఆలపించారు. సాయంత్రం శ్రీవేంకటేశ్వర నాటక కళామండలి ఆధ్వర్యంలో దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శించారు. దుర్యోధనుని భీమసేనుడు గంగమడుగు నుండి తీసుకొచ్చే ఘట్టం చూపరులను విశేషంగా ఆకట్టు కొంది.దుర్యోధన పాత్రధా రుడు ఆలపించిన పద్యాలు పలువురిని కంటతడిపెట్టించింది.దుర్యోధన వధ ఉభయదారులుగా తూర్పు వీధివారు. వ్యవహరించారు. అలాగే 2003లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆలయ ఆవరణంలో వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. –నేడు అగ్ని గుండప్రవేశం శ్రీద్రౌపదీ ధర్మరాజుల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని ఆలయ అధ్యక్షుడు సోమనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఆలయ ఆవరణంలో అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని మొక్కులున్న భక్తులు అగ్ని గుండ ప్రవేశానికి రూ.400లు చెల్లించి కంకణం దరిచాలన్నారు. మహిళలకు అగ్ని గుండ ప్రవేశం లేదని, మొక్కులున్న మహిళలు. కంకనాలు ధరించి అగ్నిగుండం చుట్టు ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్, బాబురెడ్డి, క్రిష్ణయ్య,పలువురు పాల్గొన్నారు.

జనం గుండెలో జగన్ జపం

- అవినీతి నిర్మూలనకే వలంటీర్ వ్యవస్థ

- అమరావతిలో పేదలకు నివాసాలు అందించిన ఘనత మాదే

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర – కార్వేటినగరం: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో జనం జగనన్న జపమే చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం ఎంఎం విలాసం సచివాలయం పరిధిలో సర్పంచ్ పవన్‌కుమార్, ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు ఆధ్వర్యంలో మునిరెడ్డి కండ్రిగ, గుండుగాని దళితవాడ, మర్రిమాను ఇండ్లు, కనకమ్మ కండ్రిగ గ్రామాల్లో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం అందించని సంక్షేమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అందించడంతో ఏ గ్రామానికి వెళ్లినా లబ్దిదారులు జగన్ జగన్ అంటూ జగనన్నను గుండెల్లో దాచుకుని జగనన్న జపం చేస్తున్నారని అన్నారు.ప్రపం చంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని అభివృద్ధి పనులను జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని, పేదలకు ఆర్థికంగా అండగా నిలవడానికి విద్య ఆరోగ్యానికి పెద్దపీట వేశారని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఇలాంటి సంక్షేమ పథకా లు అందించిన దాఖలాలు లేవని అన్నారు. చంద్రబాబు ఎస్సీల కుఆగర్భ. చత్రువని,ఎస్సీల ఎదుగుదల జీర్ణించు కోలేక నారావారి పల్లిలో ఎస్సీలను ఆలయ దర్శనాలకు దూరం చేసిన వ్యక్తి చంద్ర బాబు అని అన్నారు. అదే జగనన్న అమ రావతి లో ఎస్సీలకు వేల సంఖ్యలో ఇళ్ల స్థలాలు అందించిన ఘనత జగన న్నదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, వైస్ ఎంపీపీ మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీటీసీ దేశమ్మ, చందు రాజు, మాజీ సర్పంచ్ దొరస్వామి, కల్లయ్య, రాజ, జయ చంద్ర ,సింగి ల్విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి పురంధర్. ఆనందయ్య. ఎంపీడీవో మోహన మురళీ, ఏఈలు యోగేంద్ర నాయుడు, రియాజ్, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవరత్నాలతోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ

విశాలాంధ్ర – పలమనేరు : స్థానిక మున్సిపాలిటీలోని బజార్ స్ట్రీట్ సచివాలయ పరిధిలోని23 వార్డు నెంబర్ లోని జవిళి వీధి,బజార్‌వీధి, డాక్టర్‌హేమగిరి వీధి,పూల మార్కెట్, ఎంఎం రత్నం వీధి నందు పలమ నేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆధ్వర్యంలో శని వారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 366గృహాలను సందర్శిం చడం జరిగిందన్నారు.నవరత్నాల అమలుతో నిరుపేదల జీవితాలు మెరుగుపడ్డాయన్నారు. అదేవిధంగా అమలవు తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత మూడేళ్లలో గ్రామంలో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో తెలుపుతూ రాష్ట్ర సీఎం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాల సంక్షేమ ఫలాలు ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఆయనవెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సి పల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు నాగరాజా, రహీం ఖాన్,రవి,ప్రసాద్ రెడ్డి,శశిధర్, శ్యామ్ సుందర్ రాజ్, హరీష్, కోదండ రామయ్య, హేమంత్,మున్నా,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు,వాటర్ బాటిల్లు వితరణ

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేరు రూరల్ మండలం లోని నక్కపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నక్కపల్లి వెంకట మునిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా(ఆదివారం సెలవు దినం కావడంతో) ముందస్తుగా విద్యార్థు లకు పుట్టినరోజు కానుకగా ఒక ప్లేటు ఒక వాటర్ బాటిల్ అందజేశారు. నాలుగు పాఠశాలలకు సుమారు 250 మంది విద్యార్థులకు అంద జేశా రు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి ప్రధాన కార్యదర్శి గణేష్, గిరిబాబు,స్వతంత్ర బాబు, నరేష్ రెడ్డి,కందల నాగరాజు సురేష్,అనిల్, సెల్వరాజ్,మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు ఓ వరం: ఎంపీపీ

విశాలాంధ్ర – కార్వేటినగరం : జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదలకు ఓ వరమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం మండలంలోని అన్నూరు లో జరిగిన సభకు సర్పంచ్ సుందర్ రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్షను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్ష స్పెషల్ ఆఫీసర్ త్రిశూల్ మాట్లాడుతూ ఆహారం అందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారాన్నారు. అలాగే సిడి కంటడిగాలో తహసీ ల్దార్ రవికుమార్ వర్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మన్నెమ్మ, మండల జీసెస్ ఇంచార్జ్ పురంధర్, వైస్ సర్పంచ్ వెంకటస్వామి, హేమ కుమార, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా

విశాలాంధ్ర కార్వేటినగరం : ఒక ముస్లిం సోదరుడిని బక్రీద్ పండుగ రోజు తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేస్తారా?ఎప్పుడో ఎక్కడో జరిగిన వివాదంతో మూడు పెట్టి ఏకంగా ఆత్యాయత్నం కేసు పెట్టి పండుగ వేళ జైలుకు పంపుతారా మాచర్లలో టిడిపి కార్యకర్తలు సయ్యద్ అన్వర్ భాష అరెస్ట్ జగన్మోహన్ రెడ్డి సైకో పాలనకు నిదర్శనమని చిత్తూరు మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా ప్రశ్నించారు. బక్రీద్ నాడు అరెస్టుతో ఒక ముస్లిం కుటుంబాన్ని క్షోభకు గురిచేసిన పాపం పోలీసులను, కుట్ర చేసిన వైసీపీ నేతలను వెంటాడుతుంది. ముస్లిం సమాజంలో చర్యలను గమనిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో యాభ మందికి పైగా ముస్లింలపై దాడి జరిగిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల ముంగిటకే సంక్షేమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – బంగారుపాళ్యం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే సంక్షేమం వెళ్లనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బంగారుపాళ్యం 1వ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలేరు రామచంద్రారెడ్డి ,ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీడీవో మధుసూదన రెడ్డి ,తహసిల్దారు బెన్ రాజ్ ,సీఐ నాగరాజరావు, స్థానిక సర్పంచ్ ఉమాదేవి ,మాజీ సర్పంచ్ ఎంబి కృష్ణమూర్తి ,ఉప సర్పంచ్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి నూతన తాసిల్దార్ లోకేశ్వర్‌రావు

విశాలాంధ్ర – పెద్దపంజాణి : పెద్దపంజాణి తాసిల్దారుగా లోకేశ్వర్ రావు. పెద్దపంజాణి మండల నూతన తాసిల్దార్ గా లోకేశ్వర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈయన శాంతిపురంలో తాసిల్దార్‌గా పని చేసేవారు పెద్దపంజాణి తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ హనుమంతు నాయక్ యాదమూరుకు బదిలీ అయ్యారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర – కార్వేటినగరం: మద్యంతాగి వ్యకిత మృతి చెందిన సంఘటన గంగాధరనెల్లూరు మండల కేంద్రం మద్యం దుఖాణం వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా...కార్వేటినగరం మండల పరిధిలోని కేవీ అగ్రహారం పంచాయతీ జాండ్లపేట గ్రామానికి ఎం.మునస్వామి కుమారుడు ఎం.మునేంద్ర(32)కుతరచు మద్యం అలవాటు ఉంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం గంగాధరనెల్లూరు వద్ద ఉన్న ఓ మద్యం దుఖాణంలో అతిగా మద్యం సేవించి అస్వస్థకు గురైయాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న మునేంద్రను స్థానికులు గుర్తించి శనివారం పోలీస్ లకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్.ఐ రామాంజనేయులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లునిర్ధారించారు.అనంతరంమృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె కలరు. అయితే భార్య కాపురానికి రాలేదని మద్యానికి బానిసైనట్లు సమాచారం.

కాణిపాకం దేవస్థానంను అభివృద్ధి బాటలో నడిపిస్తాం

----- ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి ----

విశాలాంధ్ర – ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్‌నందు శనివారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు దేవస్థానం చైర్మన్ శ్రీమోహన్‌రెడ్డి మరియు కార్యనిర్వాహణాధికారి వెంకటేశు , అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముందుగా 18 ఎకరాల 60 సెంట్ల భూమిని దేవస్థానికి ఇచ్చిన సందర్భంగా దీనికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి మరియు శాసనసభ్యులు ఎమ్మెస్‌బాబుకి జిల్లా కలెక్టర్ కు చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు, నూతనంగా నిర్మిస్తున్న లడ్డు పోటు భవనాన్ని ఆగస్టు లోపల అందు బాటులోకి తీసుకొస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువుగా స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు, జూన్ నెల ఆదాయ వ్యాయములు, ఇంకా వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసిం హుల శెట్టి, మారుతీ శ్వర రావు, ప్రమీల, రామసుబ్బమ్మ, వెంకటరమణమ్మ, సుబ్బ లక్ష్మమ్మ, ఎక్స్అఫ్షియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి ,హరిమాధవరెడ్డి,హేమమాలిని,పర్యవేక్షకులు రవి, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధితో భయం వద్దు...

విశాలాంధ్ర – సోమల : కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నీలిమ గార్ల ఆదేశాల మేరకు ఈ రోజు గల్లా వారి పల్లి నందు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే మరియు అవగాహన ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ఎంపీహెచ్ఇఓ కుమార్ వెంకటేశ్వర్లు, ఎంఎల్ హెచ్ పి శేష కుమార్, ఏఎన్ఎం హిమ బిందు, స్కూల్ టీచర్ పి భార్గవ, ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజలకు అందుబాటులో మరిన్ని సేవలు

- ఎంపీపీ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర – రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జగనన్న సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేసి దీని ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చారని ఎంపీపీ సుబ్రహ్మణ్యం సర్పంచ్ మురళికృష్ణ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయ ఆవరణలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా ఎంపీటీసీలు వైసీపీ నాయకులు మరియు నియోజకవర్గ ప్రత్యేకాధికారి చిన్నారెడ్డి మండల ప్రత్యేకాధికారి మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అనర్ఘనీయమైనవి

విశాలాంధ్ర – పలమనేరు : రూరల్ మండలంలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంబార్ పూర్ లో గత 10 సంవత్సరాలుగా ఏమీ లేని స్థాయి నుండి సకల సదుపాయాలు కలిగిన పాఠశాలగా చేసి పాఠశాల పురోభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ముగ్గురు ఉపాధ్యాయులు శ్రీనివా సులు ముద్దుక్రిష్ణ,లోకేష్ లను తల్లిదండ్రులు,గ్రామస్థులు కలసి ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ హంసవేణి బాలాజీ నాయుడు ,ప్రధానోపాధ్యాయుడు హరి గోవిందయ్య,ఉపాధ్యాయులు గురుమూర్తి, గురునాధ గౌడ్, పి.సి.చైర్మన్ భాగ్యమ్మ, గ్రామ పెద్దలు చక్రవర్తి, రెడ్డెప్ప, హేమ గిరి,రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత నిత్య అన్నదానానికి 8 లక్షలు విరాళం

విశాలాంధ్ర – ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందుగల శాశ్వత నిత్య అన్నదాన పథకానికి విజయవాడ వాస్తవ్యులు గుమ్మడి సుధీర్ కుటుంబ సభ్యులు 8 లక్షలు డిడి రూపంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు దగ్గర అంద జేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు.

ప్రజల మేలు కోసమే "జగనన్న సురక్ష"

------- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు -------

విశాలాంధ్ర –చిత్తూరు : ప్రజలకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నగరపాలక సంస్థ పరిధిలో 7, 1వ వార్డు సచివాలయాల్లో ఘనంగా ప్రారంభమైంది. 7వ వార్డు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ.. పేదలకు ఉచితంగా సర్టిఫికె ట్లను పంపిణీ చేయడం, ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి అడిగి తెలుసుకుని పరిష్క రించడంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి "జగనన్న సురక్ష" కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వారికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా, సంక్షేమ పథకాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. సర్టిఫికెట్ల కోసం గతంలో డబ్బులు చెల్లించాల్సిఉండని.. అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వీటిని ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర కమిషనర్ అరుణ మాట్లాడు తూనగర పాలక సంస్థ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఎలాంటి సర్టిఫికెట్లకు కావాలో అడిగి తెలుసుకుని, అందుకు సంబంధి ంచిన రికార్డులను ముందస్తుగానే సేకరించడం జరిగిందన్నారు. వీరికి ముందుగానే టోకెన్లను పంపిణీ చేశామని, ఈ టోకెన్ల ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా సర్టిఫికెట్లను అందిస్తున్నట్లు చెప్పారు. ఏడవ వార్డు పరిధిలో 255 టోకెన్లు జారీ చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎంఎంగోపి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, నగర పాలక, రెవెన్యూ అధికారులు, వాలంటీర్లు, గృహసారథులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఇసుక అక్రమ రవాణాపై
చంద్రబాబుకు ఫిర్యాదు

విశాలాంధ్ర–తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో జరుగు తున్న ఇసుక అక్రమ రవాణాపై ఐటీడీపీ నేతలు చక్రినాయుడు, సాగర్‌కృష్ణ శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో మాజీముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేశారు. తొట్టంబేడు మండలం పెన్నలపాడు వ్యవసాయ భూముల కు ఆనుకుని ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుక రీచ్ కు అను మతి లేనప్పటికీ టిప్పర్లు, ట్రాక్టర్లు ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నా రన్నారు. ఇసుక అక్రమరవాణాకు వ్యతిరేకంగా ఇటీవల పెద్ద ఎత్తున ధర్నాచేశారని వారు గుర్తుచేశారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇసుక అక్రమరవాణాను అడ్డుకోవాల్సిన అధికారులే రక్షణా వెళుతున్నారని వారు వాపోయారు. ఇసుక అక్రమరవాణా వలన భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయని వారు ఆవేదనవ్యక్తంచేశారు. ఈ అక్రమ రవాణాను అరికట్టడానికి సహకరించాలని చంద్రబాబుకు వారు విజ్ఞప్తి చేశారు.చంద్రబాబునాయుడు వెంటనేస్పందించిలీగల్ టీమ్ తో చర్చించారు. స్వర్ణముఖినదిలో ఇసుక అక్రమరవాణా జరగ కుండా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. టీడీపీ అధికా రంలోకి రాగానే అక్రమార్కులపై తగినచర్యలు తీసుకుం టానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

నందనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగర పాలక ప్రాథమిక పాఠశాల , యస్.వి.యూ క్యాంపస్, విద్యార్థులకు నందనం ఫౌండేషన్ , తిరుపతి వారి సౌజన్యంతో 1నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 50 మం ది విద్యార్థులకు 400 నోట్ పుస్తకాలు రూ.8000 విలువ గలవి అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిథులుగా ధనుంజయులు నాయుడు మరియు నందనం ఫౌండషన్ సభ్యులు డాక్టర్ పత్తిపాటి వివేక్, శివాజి బుక్స్ వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సదరు పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి.మురళి కృష్ణ ,సరిత, పీఎంసీ సాయి ప్రసన్న , తేజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే దళితులకు న్యాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే దళితులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ ఎస్సీ విభాగం నేతలు అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణం ఎస్సీ సెల్ అధ్యక్షులు సన్నీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ విభాగం నేతలు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగి పోయాయన్నారు. ప్రశ్నించే వారిని హత్య చేస్తున్నారని వారు వాపోయారు. వచ్చే ఎన్నికలలో శ్రీకాళహ స్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని శాసన సభ్యులుగా గెలిపిం చుకుంటా మన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపినాథ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుచక్కల రమేష్, పట్టణ అధ్యక్షులు సన్నీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య,తొట్టంబేడుయస్‌సిసెల్ అధ్య క్షులు సునీల్, సాలిరాజా, మెరిమి వెంకట సుబ్బయ్య, అయ్యన్న పాత్రుడు, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, గున్నయ్య, బాలాజీ, చలపతి, రత్నయ్య, సుబ్రహ్మణ్యం,విజయ్,రాజేష్, మునిరత్నం,పెంచులయ్య, సురేష్, అంకయ్య,ప్రసాద్,దినేష్,రాజేష్, సుబ్ర హ్మణ్యం, గురవయ్య, మణి, పాండు,చెంగల్రాయలు,రామూర్తి,గురవయ్యతదితరులుపాల్గొన్నారు

విజయవంతమైన డైనమిక్ వైద్య శిబిరం

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకుని డైనమిక్ ఫౌండేషన్ సహకారంతో వరదయ్యపాలెంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంకు సమీపంలోని డాక్టర్ లోకేశ్వరి క్లినిక్‌లో జరిగిన ఈ వైద్య శిబిరంలో జ్వరం, జలుబు, వంటి నొప్పులు, బీపీ, షుగర్, థైరాయిడ్, మోకాళ్ళ నొప్పి లాంటి వాటికి చికిత్స అందించడంతో పాటు మందులను కూడా ఉచితంగానే అందించారు. వరదయ్యపాలెం, గోవర్ధనపురం, ఇందిరానగర్, కాంబాక్కం పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి హాజరై, చికిత్సలు చేయించు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేశ్వరి మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడం కోసమే తాను వరదయ్యపాలెంలో ఆసుపత్రి నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో డైనమిక్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగప్రసాద్, బాలకృష్ణ, రామ సుబ్బయ్య, మాడస్వామి, మొహమ్మద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కంటే తక్కువకు కొంటే చర్యలు తప్పవు : కలెక్టర్

జిల్లాలో తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు ధర దిశగా ప్రభుత్వం • జిల్లా యంత్రాంగం ఆదేశాలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లాలోని కొన్ని మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు తోతాపురి మామిడి పండ్లను పల్ప్ ప్రాసెసింగ్ కోసం అసాధా రణంగా తక్కువ ధరకు తిరుపతి జిల్లాలో కొనుగోలు చేస్తున్నాయని, దీనివలన రోజురోజుకు జిల్లాలో తోతాపురి మామిడి పండ్ల ధర తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తోందనీ, జిల్లాలో మామిడి రైతులకు మేలు చేకూర్చే విధంగా తోతాపురి మామిడిప ంటకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఒక కేజీ తోతాపురి మామిడి ధర 12 రూపా యలుగా నిర్ణయించడం జరిగిందని, దీనికి అదనంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. మంచి నాణ్య మైన పండ్ల ఉత్పత్తి కోసం మామిడి పండ్ల ఉత్పత్తి దారులు చేసిన పెట్టుబడి మరియు శ్రమకు గిట్టుబాటు ధరకు అం దించ కుండా కొనుగోలు ద్వారా రైతులు నష్ట పోతున్నారని తెలిపారు. మన దగ్గర మామిడి పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు చాలా తక్కువ రేటుకు కొంటున్నాయని, ఇదే రకం పండ్లు పక్క రాష్ట్రాలలో ఎక్కువ ధరతో అమ్ముడు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కావున మామిడి పండ్లను పండించి ఉత్పత్తి చేసే రైతులకు నష్టాలు రాకుండా నాణ్యమైన మామిడిపళ్ళను ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్లకు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.నాణ్యమైన మామిడి పండ్లను కొనుగోలు చేయుటకు రైతులతో సహా అన్ని వాటాదారులకు సహేతుకమైన రాబడిని నిర్ధారిం చడానికి బేస్ ప్రైస్ గిట్టుబాటు ధర ఒక కేజీ తోతా పురి మామిడి ధర రూ.12.00 గా నిర్ణయించడం జరిగిందని, మెట్రిక్ టన్నుకు 12 వేల రూపాయలకు తక్కువ కాకుండా మరియు వాటి రవాణా చార్జీలు కూడా రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని , తక్షణమే ఈ ధరలు అమలులో ఉంటాయని, క్షేత్రస్థాయిలో అధికారులను నియమించి ధరల అమలును పరిశీలించడం జరుగుతుందని, ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అట్టి ప్రాసెసింగ్ యూనిట్లు, ఫ్యాక్టరీ, మండీలను సీజ్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి చర్యలు ఉంటాయని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కె. వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

జగనన్న సురక్ష పథకం వల్ల ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి : డిపిఓ

విశాలాంధ్ర - రామచంద్రాపురం: అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు, పౌర సేవలు అందక పొరపాటున మిగిలిన వారికి తలుపు తట్టి పథ కాలు అందించడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని డిపిఓ ఆదెం రాజశేఖరరెడ్డి తెలి పారు. శనివారం ఉదయం మండలంలోని సొరకాయల పాల్యం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు కుటుంబ సభ్యులు కోరిన అర్హత గల 11 రకాలకు సంబంధించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేసారు. జగనన్న సురక్ష పథకం వల్ల ప్రజల్లో ఉన్న ఏసమస్యనైనా త్వరగా పరిష్కరించుకోవచ్చని వివరించినారు. జగ నన్న సురక్షలో వాలంటీర్లు ప్రతి కుటుంబం గడప కు వస్తారని , కావ లసిన ధ్రువపత్రాలు ఉచితంగా పొందడాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివా లయ పరిధిలో 7వ రోజు క్యాంపెయిన్ నిర్వహించి సర్టిఫికెట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.నేటి నుండి నెల పాటు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోని , ధృవపత్రాలను పంపిణీ చేపట్టాలని సచివాలయలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా కనీస సౌకర్యాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు వంటివి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ కవిత , ఎంపీటీసీ సభ్యులు ఎద్దుల రాజేష్ మండల ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు యుపిఎస్సి ఉద్యోగ పరీక్షలు

విశాలాంధ్ర- తిరుపతి : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్స్ అకౌంట్ ఆఫీసర్స్ / ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఉద్యోగాలకు ఈనెల 2వ తేది పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లారెవెన్యూఅధికారికోదం డరామిరెడ్డి సూచించారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాల యంలో యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై యుపిఎస్సి డిప్యూటి సెక్రటరీ రాజ్ కుమార్ వర్షన్ , పర్యవేక్షణ అధికారులు , చీఫ్ సూపర్నెంట్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లారెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో తిరుపతిలో 8 పరీక్ష కేంద్రాలలో ఉదయం సెషన్లలో 9.30-11.30 గం.లు 3792 మంది , మధ్యాహ్నం 2.00-4.00 సెక్షన్‌లో 3953 మంది పరీక్షలు రాయనున్నారని అన్నిఏర్పాట్లు పూర్తికావాలని అన్నారు .పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్‌శాఖ, అభ్యర్థులకు రవాణా సౌకర్యం ఏపీఎస్‌ఆర్టీసీ చూడాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోత్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ వంటివి ఏర్పాటు చేయాలనిసూచించారు.ఈ సమీక్షలో విద్యుత్ శాఖ శ్రీనివాసులు, ఆర్టీసీ డిఆర్ నాయుడు, పోస్టల్ డిపార్టెంట్ లోకనాథంపోలీస్ డిపార్టెం ట్‌చం ద్రశేఖర్, విధులు కేటాయించిన తహసీల్దారులు,డిప్యూటీ తహసీల్దారులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన మాజీ ఏయంసి

విశాలాంధ్ర -బాలాయపల్లి : వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురు మల్లి రాంకుమార్‌రెడ్డిని వెంకటగిరి మాజీ ఏయంసి చైర్మన్ బాలాయపల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెందోటి మధుసూదన్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో మండలం లో రాజకీయ సమీకారణాలు మారానున్నాయా అనే ప్రచారం జోరం దుకుంది.ఈయన గతంలో నేదురుమల్లి కుటుంబానికి ముఖ్య అను చరుడుగా ఉంటూ మండలం లో తిరుగులేని నాయకుడు గా వ్యవహారిం చారు. ముఖ్యంగా 2004 నుండి 2014 వరకు ఎదురులేని నేత గా ఉన్నారు. వారి సతీమణి వెందోటి సౌజన్య రెడ్డి 2006 నుండి 2011 వరకు ఎంపీపీగా పనిచేశారు.2014లో రాష్ట్ర విభజన అనంతరం కాం గ్రెస్ పార్టీ కనుమరుగు కావడం తో ఈయన రాజకీ యాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో వీరిద్దరి కలయుక తో తిరిగి రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నారనే ఊహగానాలకు ఊతమిచ్చిన ట్లాయింది. ఈ క్రమంలో మండలం లోని రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతాయోనని ప్రజలు ఆసక్తి గా గమనిస్తున్నారు.

అన్నదానం గొప్ప పుణ్యకార్యక్రమం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమమని తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి అన్నారు. తిరుచానూరులో శనివారం 1000 మందికి కె.రామచంద్రా రెడ్డి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకొనే భక్తులకి 1000 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని,సనాతన ధర్మాన్ని ,మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుచానూరు ఎంపిటిసి నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపిటిసి యోగనందరెడ్డి,ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్,2వార్డు సభ్యులు మునీంద్ర రాయల్, ఆర్ఆర్ యూత్ పాల్గొన్నారు.

విశ్వంలో ఘనంగా జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ డే

ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ ఆడిటర్ సుదర్శనం నాయుడు

విశాలాంధ్ర- తిరుపతి : ఈ రోజు తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఘనంగా జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ ఆడిటర్ మరియు తిరుపతి బ్రాంచ్ ఆడిటర్ ల సంఘం మాజీ చైర్మన్ పీ.సుదర్శనం నాయుడు మాట్లాడుతూ 1949లో భారత పార్లమెంటు ద్వారా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ని కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూలై 1న చార్టెడ్ అకౌంటెంట్స్ డే ని జరుపుకుంటారు అని, అనేది భారతదేశ జాతీయ వృత్తిపరమైన అకౌంటింగ్ బాడీ మరియు రెండవ అతిపెద్ద అకౌంటింగ్ సంస్థ అని తెలిపారు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీఏ కోర్సు అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత గౌరవనీయమైన కోర్సులలో ఒకటి అని విద్యార్థులకు ఈ కోర్స్ ద్వారా అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి మాట్లా డుతూ ఆర్థిక వనరులను క్రమబద్ధీకరించడంలో చార్టెడ్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తారు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సుదర్శనం నాయుడు ని విశ్వనాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరలు ఘనంగా సన్మానించారు.

ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన హర్షిత్‌రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: రామచంద్రాపురం మండలం సి.రామాపురం వద్దనున్న బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమంలో శనివారం స్విమ్స్ ఆసుపత్రి, అరవింద్ కంటి ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రారం భించారు. గురూజీ ఆశ్రమం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఆశ్రమ పెద్దలు స్వాగతం పలికి వైద్య శిబిరం వద్దకు తీసుకు వెళ్లారు. అక్కడ జరిగే వైద్య సేవలు గురించి తెలుసుకున్న హర్షిత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి వయోవృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలుకరించిన హర్షిత్ రెడ్డి ఆరోగ్యం పట్ల జాగ్రత్తపడాలని సూచించారు. అంతకు ముందు జ్యోతి వెలిగించి వైద్య శిబిరంను ప్రారంభించారు.

విశేషంగా ప్రదోషకాల పూజ

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణం నందు అఖిలా ండేశ్వరిదేవి సమేత జంబుకేశ్వరస్వామి దేవస్థానం నందు శనివారం ప్రదోషకాల పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి త్రయోదశి నాడు దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శనివారం త్రయోదశి కలిసి రావడంతో ఈ శనిత్రయోదశి రోజున ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. శనిత్రయోదశి పూజ అనంతరం శివునికి, నందీశ్వరునికి పంచామృత అభిషేకం వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఎస్వీయూ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య నరసయ్య

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా అదే కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య వి.వి. నరసయ్య నియమితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ అధికారులు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మేరకు కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఆచార్య నరసయ్య శనివారం బాధ్యత స్వీకరించారు. ఇంతవరకు ఈ పదవిలో కొనసాగిన ఆచార్య పద్మావతమ్మ పదవీకాలం ముగియడంతో ఆ స్థానంలో ఆచార్య నరసయ్యను నూతన ప్రిన్సిపాల్ గా నియమిం చినట్లు వర్సిటి అధికారులు పేర్కొన్నారు. ఈయన రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసా గనున్నారు. గతంలో ఈయన ఎస్వీయూ కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్‌సైన్స్ కళాశాలబాలుర వసతిగృహం వార్డెన్, వాణిజ్యశాస్త్రం విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ వంటి పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఇప్పటి వరకు 17కు పైగా పీహెచ్‌డీ డిగ్రీలు ప్రధానం చేశారు. ఉత్తమ అధ్యాపకులు, పరిశోధకులుగా, మంచి పరిపాలనా దక్షునిగా గుర్తింపు పొందిన ఆచార్య నరసయ్యను వర్సిటీ అధికారులు ప్రిన్సిపాల్‌గా నియమించడం పట్ల పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు. అలాగే కళాశాల నూతన వైస్ ప్రిన్సిపాల్‌గా వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యాపకులు, విభాగాధిపతి ఆచార్య ఎం. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఇంతవరకు ఈ పదవిలో కొనసాగిన ఆచార్య నరసయ్య ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందడంతో ఆస్థానంలో ఆచార్య వెంకటేశ్వర్లును నియమిస్తూ వర్సిటి అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వుల మేరకు శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

కళాశాలఅభివృద్ధికి కృషిచేస్తా: ఆచార్య నరసయ్య ఎస్వీయూ కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆచార్య నరసయ్య మాట్లాడుతూ బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిధిలోని బోధన, బోధనేతర సిబ్బంది, ఒప్పంద అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొని ఆచార్య నరసయ్య, ఆచార్య వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒక్క రోజులోనే సర్టిఫికేట్లను అందిస్తున్న ఘనత మన ప్రభుత్వందే

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ భరత్ నగర్ సచివాలయం నందు శనివారం జగనన్న సురక్ష పథకం క్యాంపు ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒక్కరో జులోనే అర్హులకు సర్టిఫికేట్లను అందిస్తున్న ఘనత మన ప్రభుత్వందే అని అన్నారు.జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి,అక్కడే ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతూ, అర్హులైన వారికి పథకాలు వచ్చేలా సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కారం చూపుతున్నామన్నారు. అవసరమైన వారికి ఉచితంగా సర్టిఫికేట్లను అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని సంజీవయ్య అన్నారు.సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు 99 శాతం మంది అర్హులందరికి అందజేసి ఉన్నామ న్నారు. తమ మున్సిపాలిటీ నందు మున్సిపల్ సిబ్బంది రాత్రి పగలు కష్టపడి జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని ఒక యజ్ఞంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులందరికీ వారి ఇంటికే ధ్రువీకరణ పత్రాలు చేర్చే బాధ్యత తమదని శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి నాయుడుపేట పట్టణ జె.సి.ఎస్. కన్వీనర్ చదలవాడ కుమార్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు నరివేత - ఘటనపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - చంద్రగిరి : తనకు చెందిన డీకేటీ భూమిలోని మామిడి చెట్లను ధ్వంసం చేసి నష్టం కలిగించారని శేషాపురం గ్రామానికి చెందిన బొబ్బ జయలక్ష్మి ఆరోపిస్తూ శనివారం కందులవారి పల్లెలో గ్రామస్తులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నాచేసారు. ఈధర్నాతో రహదారులకు ఇరుపక్కల వాహనాలు స్తంభించి పోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. సీఐ రాజశేఖర్,ఎస్ఐ వంశీధర్ తమ సిబ్బందితో ధర్నా వద్దకు చేరుకొని వారితో మాట్లాడి సదరు ఆందోళన విరమింపచేశారు. అనంతరం బాధితురాలు బొబ్బ జయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆమె ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన పేరిట పుల్లయ్యగారిపల్లి లెక్క దాఖలాలో 50 సెంట్లు డీకేటీ పట్టా ఉందని కందులవారిపల్లికి చెందినపాలెం శ్రీనివాసులురెడ్డి తమపొలానికి దారి కోసం రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి శుక్రవారం రాత్రి జెసిబితో తనకు చెందిన మామిడి తోటలో ఉంటున్న సుమారు 12 సంవత్సరాలు వయసుగల15 మామిడి చెట్లు ఒక వేప చెట్టును ధ్వంసంచేసి నష్టం కలిగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాయలు కలిగిన మామిడి చెట్లను ధ్వంసం చేయటమే కాకుండా ఆనమాలు కూడా లేకుండా ధ్వంసం చేసారని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అలాగే జరిగిన నష్టానికి పరిహారం ఇప్పించాల్సిందిగా స్థానిక ఎమ్మార్వో జయలక్ష్మి ఫిర్యాదు చేశారు.

ఉచిత వైద్య శిబిరాలను పర్యవేక్షించిన హర్షిత్ రెడ్డి.

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో ఎవ్వరి ఏకష్టం వచ్చినా అందరికంటే ముందుగా వచ్చి నేనున్నానని భరోసా కల్పించే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన నియోజక వర్గ ప్రజల ఆరోగ్యం విషయంలో కూడా అంతే ముందు చూపును ప్రదర్శించారని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. రక్త పరీక్షలతో ఆకస్మిక మరణాలు తగ్గించే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాలకు వెళ్లి రక్త నమూనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శనివారం చంద్రగిరి మండలం శానంబట్ల, తొండవాడ, పిచ్చి నాయుడుపల్లి, రాయలపురం పంచాయతీల పరిధిలో జరిగే ఉచిత ఆరోగ్య శిబిరాలను పర్యవేక్షించారు. అక్కడ జరుగుతున్న రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, వైద్యుల పరిశీలన , ప్రజలకు అందించే అల్పాహారం, భోజనం సదుపా యాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించే ఆరోగ్య పరీక్షలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరోనా తర్వాత అనేక రకాల జబ్బులతో ఆకస్మిక మరణాలు ఎక్కువగా జరుగుతు న్నాయని, వాటి నుంచి బయట పడాలంటే ముం దస్తుగా రక్తపరీక్షలు, గుండె పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఆపరీక్షల ద్వారా ఏదేనీ సమస్యలు గుర్తించినట్లయితే అందుకు తగిన వైద్యం తీసుకునే వీలుంటుందని, తద్వారా ప్రాణాపా యం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. వైద్యులకు ఘన సత్కారం. ఉచిత వైద్య శిబిరంలో విధులు నిర్వహించే వైద్యులను డాక్టర్స్ డే సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘనంగా సత్కరించారు. వైద్యులు దైవంతో సమానమని, భగవంతుడు జన్మనిస్తే పునర్జన్మను వైద్యులు ప్రసాదిస్తారంటూ ఆయన అభిప్రాయపడ్డారు.

జగన్‌తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందింది

: వైయస్ఆర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని వైయస్ ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి తెలిపారు. శనివారం పలమనేరులోని వివిధ కళాశాలలో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు,యువతకురాష్ట్ర అభివృద్ధిపై వివరించారు. ఈసందర్భంగా హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్‌జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అన్ని వర్గాలు అభివృద్ధి చెందయని, ముఖ్యంగా విద్య,వైద్యానికి పెద్దపీట వేశారని తెలియజేసారు. యువత,విద్యార్థులు,రైతులు, మహిళలు, కార్మికులు అన్ని రంగాల వారు అభివృద్ధి చెందారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని చంద్రబాబు ఓర్చుకోలేక రోజుకో అబద్ధం చెపుతున్నారన్నారు. చంద్రబాబు అధికారం కోసం మతిభ్రమించి మాట్లాడుతున్నాడని,పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ఇంగ్లీష్ మీడియంను జగన్మోహన్‌రెడ్డి తీసుకొస్తే దానిపై విమర్శలు చేస్తున్నా డని, చంద్రబాబు ఏ రోజైనా మేనిఫెస్టోకు సంబంధించి8 మాట్లాడాడా? 650 వాగ్దానాలు ఇచ్చి 10 శాతం కూడా అమలు చేయలేదని తెలిపారు. జగన్ నవరత్నాలు ఇస్తామని చెప్పి అన్ని అమలు చేస్తున్నారని,టిడిపి నేతలు కోరుకున్న గ్రామానికి వెళ్లి మీహయాంలో, మా హయాంలో ఎన్ని పథకాలు అమలయ్యాయో తెలుసుకుందామని సవాల్ విసిరారు. జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారిని విచారిద్దాం, సంక్షేమ పథకాలు ఎన్ని అందాయో కనుక్కుందామని తెలిపారు.చంద్రబాబు, లోకేష్ బాబులకు చీమూ..నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలని తెలిపారు.యువ గళం పేరుతో పాదయాత్ర చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటున్నా సిల్లీ ఫెల్లో లోకేశని , లోకేష్ పాదయాత్ర ఒక ఫ్లాప్‌షోగా మారిందన్నారు. జగనన్న సురక్ష వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తారని ,జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణంగా, సమగ్రంగా సేవలు అందిస్తుందన్నారు. విద్యార్థులు, యువత మరొక సారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి జగన్ మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు అశ్వత్థ రెడ్డి, సైదు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలంలోని గోపాల కృష్ణాపురం సచివాలయం మరియు 1వ వార్డ్ పల్లూరు సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా వాలంటీర్లు గడప గడపకు వద్దకు వెళ్లి ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకుంటూ వారికి కావలసిన సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమాన్ని నేడు పుత్తూరు మండలంలో శనివారం ఈరాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు ఆర్కే.రోజా సోదరుడు వై.రాంప్రసాద్ రెడ్డి పాల్గొని గ్రామప్రజలకు కావలసిన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ అనుసంధించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించారు సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా నెలరోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నమని శనివారం నుంచి గృహాల సందర్శించి వారికి కావాల్సిన 11 రకాల సేవలు మరియు సర్టిఫికెట్లు మరియు పథకాల గురించి తెలియజేసి నేడు వారికి కావాల్సిన సర్టిఫికెట్లు అందజేస్తున్నామని, గోపాల కృష్ణాపురం సచివాలయం పరిధిలో నీ గ్రామం నందు 250మందికి మరియు ఒకటవ వార్డు పల్లూరు సచివాలయం నందు 410 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారికి కావాల్సిన సేవలను వాలంటీర్ ద్వారా ఉచితంగా పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వైస్ చైర్మన్లు, ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు సర్పంచ్లు, కౌన్సిలర్లు, సచివాలయ మండల కన్వీనర్లు, జగనన్న సురక్ష నోడల్ అధికారులు సచివాలయం సిబ్బందిలో వాలంటరీలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.